# నవతరం
సామాజిక, రాజకీయ తెలుగు దినపత్రిక



**PUBLIC NOTICE**

My Original SSC Passed Certificate has been lost. The particulars are as follows:Name: B. Sai KrishnaFather's Name: Late Basuru Varada RajuluIf anybody finds the above certificate, kindly return it to the undersigned or contact me at the number given below. I also request the concerned authorities to treat this publication as intimation of loss and kindly issue a Duplicate SSC Passed Certificate.Contact: +91 9603892158Sd/-B. Sai Krishna



సంపుటి : 1 సంచిక : 192 | పేజీలు - 4 వెల : 5/- | శుక్రవారం, జులై 10, 2026

ఎడిషన్ ఇన్ ఛార్జ్ : నవచైతన్య శిరిగిరి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి


## హైదరాబాద్ సేఫ్ ప్లేస్ అందుకే

# పెట్టుబడులు వస్తున్నాయి




**హైదరాబాద్ :**ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విషం చిమ్మడం ఆపి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిత వుపలికారు. కాలుష్యపు కోరల నుంచి నగరాన్ని రక్షించేందుకు పరిశ్రమల్ని ఓఆర్ఆర్ వెలుపలకు తరలిస్తామని పునరుద్ఘాటి ంచారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం షాబాద్ మండలం సీతారాంపురంలో ప్రీమియర్ ఎనర్జీస్ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి శ్రీకారంచుట్టారు. పరిశ్రమల అవసరాలకు అనగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉండాలని సీఎం ఆకాంక్షిం చారు.కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు వేధిస్తున్నాయి : భద్రత ఉండే చోటే ఎక్కువ పెట్టుబడులు వస్తాయన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ అందుకు అత్యంత అనుకూల ప్రదేశమని అభివర్ణించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని షాబాద్ మండలం సీతారాంపురంలో ప్రీమియర్ ఎనర్జీస్ యూనిట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయని అభినందించారు. అత్యంత నివాస అనుకూల నగరాల జాబితాలో హైదరాబాద్ ముందు ఉన్నప్పటికీ కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు వేధిస్తున్నాయని వాటి శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలతో ముందుకెళుతోందని సీఎం వివరించారు.ప్రజల త్యాగాల వల్లే పరిశ్రమలు : 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతీ సంవత్సరం 1.10 లక్షల మంది యువత ఇంజినీరింగ్ పట్టాలతో బయటకి వస్తున్నారన్న ఆయన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలని కోరారు. బ్లూకాలర్ ఎంప్లాయిస్‌లో కొత్త స్కిల్స్ పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని వెల్లడించారు.

## ఎల్‌నినోపై సర్కార్

# అప్రమత్తం.




**హైదరాబాద్, జులై 9:** ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. (గురువారం) సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా జిల్లాల వారీగా కార్యాచరణకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఆం దోళన చెందవద్దని అన్నారు. ప్రతి పరిస్థితినీ ప్రభుత్వం పర్యవేక్షి స్తోందన్నారు. గ్రామసభల ద్వారా ఎల్‌నీనోపై చైతన్యం కల్పిస్తామన్నారు. శాస్త్రవేత్తల సూచ నలతో పంటల ఎంపిక చేసుకోవాలని, ప్రతి రైతుకు సాంకేతిక సలహా లు ఇవ్వనున్నట్లు తెలి పారు.రిజర్వాయర్ల నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి తెలిపారు. సాగునీటి వినియోగం శాస్త్రీయంగా నిర్వహిస్తా మన్నారు. ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోను న్నట్లు చెప్పారు. ప్రతి జిల్లాలో నిరంతరం సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. వదంతులను నమ్మొద్దని.. అధికా రుల సూచనలు పాటించాలని రైతులకు సూచిం చారు. ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వర్చువల్‌గా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు.


## కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి

# ఒక్క రూపాయి ఇవ్వలేదు



**ఖమ్మం జిల్లా, జులై 9 :** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కవ్యాఖ్యానించారు. రైతాంగానికి అవసరమైన సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెంలో డిప్యూటీ సీఎం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చింతకాని మండలం జగన్నాథపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేబినెట్ మంత్రులు అందరినీ ఆహ్వానించామని పేర్కొన్నారు.పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రైతు భరోసాకు రూ.75 వేల కోట్లు ఖర్చు చేసిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాకు కేవలం రెండున్నరేళ్లలో రూ.35 వేల కోట్లను రైతులకు అందజేసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల కోసం పని చేస్తోందని స్పష్టం చేశారు. రైతుభరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లో ఎనిమిది ఎకరాల చొప్పున పూర్తిస్థాయిలో అందరికీ రూ.8759 కోట్లు ఇచ్చామని వెల్లడించారు. రైతు ఆశీర్వాద సభలో మరో రూ.1900 కోట్లు రైతు భరోసాకు తొమ్మిది ఎకరాల నుంచి యాభై ఎకరాల వరకూ విడుదల చేయనున్నామని తెలిపారు. అన్నదాతలు రైతు ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

## 'గొప్పగా ఎదగండి, ఎక్కువ విజయాలు సాధించండి'



**న్యూ ఢిల్లీ :**గొప్పగా ఎదగండి, ఎక్కువ విజ యాలు సాధించండి' అంటూ మెల్‌బో ర్న్‌లోని ప్రవాస భారతీయులకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఒక లక్ష్యం పూర్తయి తే మరో సంకల్పం తీసుకని ముందుకె ళ్లాలని తెలిపారు. ప్రపంచంలో వేగవంతమై న ఆర్థిక వ్యవస్థతో భారత్ వేగంగా అడుగులో వేస్తోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఎదుగుతుందని పేర్కొన్నారు. చంద్రయాన్ ద్వారా తొలిసారి చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టామ ని, అంతరిక్షంలోకి గగన్‌యాన్ పంపేం దుకు భారత్ సిద్ధమవుతోందని తెలిపారు. అలాగే, భారత్ సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటుకు సిద్ధమవుతోందని మోదీ స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఆయన మెల్‌బోర్న్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమ ంలో ఈ మేరకు ప్రసంగించారు.

## భూవివాదాలు లేని రాష్ట్రంగా

# తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం




**నంద్యాల జిల్లా :**రౌడీలు, సంఘ విద్రోహ శక్తులను ఎవరూ ప్రోత్సహించవద్దని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. గత పాలకులు చేసిన పాపాలు ప్రజల పాలిట శాపాలుగా మారాయన్నారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో పర్యటించిన సీఎం రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసినట్టు తెలిపారు."ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం ఉండాలి. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత నాది. తిరుపతి జిల్లా శెట్టిపల్లిలో, గుంటూరు జిల్లా వట్టిచెరుకూరులో 70 ఏళ్ల నాటి సమస్యలు పరిష్కరించాం. భూముల వివరాలన్నీ మీ సమక్షంలోనే పొందుపరుస్తున్నాం. దళారీ వ్యవస్థకు చోటు లేకుండా గ్రామసభల్లోనే పుస్తకాలిస్తున్నాం. ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా చేయాలన్నదే మా లక్ష్యం. 6,887 గ్రామాల్లో సర్వే చేశాం, 29,04,000 పాస్ పుస్తకాలిచ్చాం. క్యూఆర్ కోడ్‌లో రికార్డులన్నీ స్పష్టంగా ఉంటాయి. డోన్‌లో ఎన్నో ఏళ్లుగా వక్ఫ్‌భూములు సాగు చేసుకుంటున్న 784 మంది రైతుల సమస్య పరిష్కరించాం.రౌడీలు, సంఘ విద్రోహ శక్తులను ఎవరూ ప్రోత్సహించవద్దు. కుల, మతాలను విభజించడానికి వీల్లేదు. రావణ్ అనే వ్యక్తి పురాణాలను దూషించాడు. రాముడు, సీతపై నీచంగా మాట్లాడాడు. తీవ్రవాదాన్ని, పాకిస్థాన్‌ను సమర్థించాడు. ఇలాంటి వాళ్లకు గొడ్డలిపార్టీ ఆర్థికసాయం చేసింది. రాష్ట్రంలో వింత ప్రవర్తన కలిగిన కొందరు వ్యక్తులున్నారు. ఆస్తి కోసం తల్లిని హింసిస్తున్నారు. ఓట్ల కోసం చనిపోయిన తండ్రికి పూజలు చేస్తున్నారు. తల్లిని గౌరవించలేని వ్యక్తి మనకు అవసరమా? తల్లులంటే గౌరవం ఉండాలనే, తల్లికి వందనం తీసుకొచ్చా.గొడ్డలి పార్టీ విసుగు, విరామం లేకుండా కుట్రలు, కుతంత్రాలు చేస్తోంది. కులం, మతం, ప్రాంతాల వారీగా ముక్కలు చేసే కుట్రకు పాల్పడుతోంది. రాయలసీమలో ముఠాలు లేకుండా చేసింది టీడీపీనే. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు. ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణగా ఉండాలి. ఆడబిడ్డలు స్వేచ్ఛగా తిరగాలి. మత విద్వేషాలు రెచ్చగొట్టడం, మనోభావాలు దెబ్బతీయడం మంచిదికాదు. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరిరోజు అని మళ్లీ హెచ్చరిస్తున్నా" అని చంద్రబాబు అన్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం

# మీడియా కృషి చేయాలి



**హనుమకొండ, జులై 9 :** డ్రగ్స్ నిర్మూలనను ప్రజా ఉద్యమంగా మార్చడంలో మీడియా కీలక భాగస్వామిగా ఉండాలని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శు కా) సూచించారు. మత్తు పదా ర్థాల దుష్పరిణామాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో నిరంతర అవగాహన కల్పించ డంలో మీడియా ముందుండాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటిని, ప్రతి గ్రామాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పుకొచ్చారు. (గురువారం) హనుమకొండలో గవర్నర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మీడియాతో మాట్లాడారు.మీడియా నిర్మాణాత్మక పాత్ర పోషించాలి..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా మీడియా నిర్మాణాత్మక పాత్ర పోషించాలని గవర్నర్ సూచించారు.అవగాహన పెంచేందుకు మీడి

## మూసీ పునరుజ్జీవన పనులకు గ్రీన్ సిగ్నల్.. రూ.7,345 కోట్ల

# ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం



**హైదరాబాద్, జులై 9:** మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలి దశ పనులకు తెలంగాణ ప్రభు త్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. జోన్-1ఏ, జోన్-1బీ ప్రాధాన్య కారిడార్లలో మూసీ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 9.20 కి.మీ., ఉస్మాన్‌సా గర్ నుంచి బాపూఘాట్ వరకు 11.80 కి.మీ. మేర అభివృద్ధి పనులు కొనసాగనున్నాయి. మొత్తం 21 కి.మీ. ప్రాధాన్య స్ట్రెచ్‌లో జరుగనున్నాయి.భూసేకరణ వ్యయం మినహా రూ.7,345.12 కోట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో ఏడీబీ నుంచి రూ.4,500 కోట్ల రుణాన్ని తీసుకోనుండగా.. మిగతా రూ.2,845.12 కోట్లు ఎవీణూా లేదా ౧+××జ నుంచి రుణం తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ పనులను ఈపీసీ విధానంలో నిర్వహించ నున్నారు. ప్రాజెక్టు పర్యవేక్షణకు ప్రాజెక్ట్ మేనేజ్ మెంట్ కన్సల్టెన్సీ(ూవీజ) నియామకానికి సర్కార్ ఆమోదం తెలిపింది. చేపట్టాలని ఎమ్ఆర్‌డీసీఎ ల్()కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది

## పోక్సో కేసులో బండి భగీరథ్‌కు

# హైకోర్టు బెయిల్






**హైదరాబాద్, జులై 9 :** పోక్సో కేసులో నిం దితుడిగా ఉన్న బండి భగీరథ్‌కు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ. లక్ష పూచీకత్తుతో పాటు కోర్టు నిర్దేశించిన షరతుల మేరకు బెయిల్ మంజూరైంది. ఈ కేసు విచారణ కొనసాగుతున్న నేపథ్య ంలో న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసు విచారణ ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించిన సాక్షులను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభావితం చేయరాదని బండి భగీరథ్‌ను ఆదేశించింది. అలాగే విచారణకు అవసరమైన సమయంలో దర్యాప్తు అధికారులతో పూర్తిగా సహకరిం చాలని సూచించింది.పోక్సో చట్టం కింద నమోదైన ఈ కేసు ప్రస్తుతం విచారణ దశలో ఉండగా, బెయిల్ మంజూరు సందర్భంగా న్యాయస్థానం పలు షరతులను విధించింది. వాటిని ఉల్లంఘించిన పక్షంలో బెయిల్ రద్దు చేసే అవకాశం ఉంటుందని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. ఈ కేసుకు సంబంధించిన రి విచారణ న్యాయస్థానంలో కొనసాగనుంది.

# టీడీపీ ప్రముఖుడి కనుసన్నల్లోనే అక్రమ దందా?

■ హైదరాబాద్ కూకట్ పల్లి...
■ 'ఆయన' అండతోనే అడ్డగోలు నిర్మాణం..
■ కూకట్‌పల్లి కే.పీ.హెచ్.బీ లో అధికారుల పర్యవేక్షణ లోపంతో యథేచ్ఛగా అక్రమ కట్టడాలు!
■ అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తుల నిర్మాణం. స్థానికుల ఫిర్యాదు
■ సెట్‌బ్యాక్‌లు వదిలేదే లేదంటున్న వైనం.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
■ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్






**కూకట్‌పల్లి, నవతరం :**
కూకట్ పల్లి సర్కిల్–52పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్–1, ఫేజ్–2 ప్రాంతంలో నిబంధనల ఉల్లంఘనలు పరాకాష్టకు చేరాయి. ఇక్కడి ప్లాట్ నెం. 15–25–835 వద్ద జరుగుతున్న ఓ భవన నిర్మాణంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.సిఎంసి నిబంధనలను,టౌన్ ప్లానింగ్ చట్టాలను తుంగలో తొక్కి ఈ నిర్మాణం సాగుతోందని వారు ఆరోపిస్తున్నారు.. అనుమతులు ఒకలా.. నిర్మాణం మరోలా! సదరు భవన నిర్వాహకులు సంబంధిత మున్సిపల్ అధికారుల నుంచి పొందిన అనుమతులకు (అప్రూవ్డ్ ప్లాన్) విరుద్ధంగా అదనపు అంతస్తులను నిర్మిస్తున్నట్లు సమాచారం.భవన నిర్మాణంలో తప్పనిసరిగా పాటించాల్సిన 'సెట్‌బ్యాక్‌లు' (భవనానికి, సరిహద్దులకు మధ్య వదలాల్సిన ఖాళీ స్థలం) అస్సలు పాటించకుండా పనులు కొనసాగిస్తున్నారు.. ఆమోదిత ప్లాన్‌లో చూపిన వివరాలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న నిర్మాణానికి ఎక్కడా పొంతన లేదని స్థానికులు పేర్కొంటున్నారు. పచ్చ చొక్కా అండ.. అధికారుల దండ!లిఈ అడ్డగోలు నిర్మాణాల వెనుక తెలుగుదేశం పార్టీకి (ఒణూ) చెందిన ఒక ప్రముఖ రాజకీయ నేత హస్తం ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. సదరు అధికార పార్టీ నేత అండదండలతోనే నిర్వాహకులు ఇంతలా తెగబడుతున్నారని, సజావుగా నిర్మాణం పూర్తయ్యేలా వెనకుండి పెద్ద ఎత్తున ఒప్పందం (డీల్) కుదిర్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ క్రమంలోనే మున్సిపల్ ఇంక టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీగా ముడుపులు చెల్లించారని,అందుకే వారు ఈ అక్రమ కట్టడాన్ని చూసీచూడనట్లు వదిలేశారనే విమర్శలు భారీగా వెల్లువెత్తుతున్నాయి. లిపర్యవేక్షణ లోపమా? పెద్ద ఎత్తున మామూళ్ల ప్రభావమా?ఇంత బహిరంగంగా నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నప్పటికీ,టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులకి ముడుపులు చెల్లించి ఉంటాడు అని వారి అభిప్రాయం.. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం మరియు క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వల్లే కూకట్‌పల్లి,కే.పీ.హెచ్.బి పరిధిలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా వెలుస్తున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సమగ్ర విచారణ జరపాలి స్థానికుల డిమాండ్**
ఈ అక్రమ నిర్మాణంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తూ, లేనిచో ఉన్నత అధికారులకి ఫిర్యాదు చేయవలసివస్తాదని తెలిపారు..నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, భవనానికి సంబంధించిన అక్రమ భాగాలను కూల్చివేయాలని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు కఠినమైన పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని కాలనీవాసులు గట్టిగా నిలదీస్తున్నారు...

# "ఏది అధికారంలో ఉంటే... అదే మా పార్టీ?"

◆ అశ్వారావుపేటలో అధికారాల చుట్టూ తిరిగే 'శాశ్వత నాయకత్వం'పై ప్రశ్నల వర్షం
◆ ప్రభుత్వాలు మారుతున్నా... మారని పెత్తనం ఎవరిది?
◆ అధికారులు ఉన్నారా... లేక నీడ ప్రభుత్వమే నడుస్తోందా?
◆ ప్రజాప్రతినిధుల కంటే ప్రభావశీలుల మాటే చివరి మాటా?
◆ వార్తలు వచ్చినా, ఫిర్యాదులు చేసినా స్పందన ఎందుకు లేదు?
◆ ప్రజాస్వామ్యం బలహీనపడుతోందా... లేక చట్టాలే నిర్వీర్యమవుతున్నాయా?




**అశ్వారావుపేట, నేడు న్యూస్:**
ప్రభుత్వాలు మారుతున్నాయి.. రాజకీయ పార్టీలు మారుతున్నాయి.. ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇస్తున్నారు. కానీ అశ్వారావుపేట మండలంలో మాత్రం "ఏది అధికారంలో ఉంటే అదే మా పార్టీ" అనే ధోరణితో కొందరు ప్రభావశీలులు ప్రతి ప్రభుత్వంలోనూ తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారనే చర్చ ప్రజల్లో జోరుగా సాగుతోంది. అధికార పార్టీ ఏదైనా సరే, అదే పార్టీకి అనుబంధంగా మారి అధికార కేంద్రాల చుట్టూ తిరు గుతూ ప్రభావాన్ని కొనసాగిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

పార్టీలు మారుతున్నాయా... లేక రంగులు మాత్రమే మారుతున్నాయా?

నిన్న ఒక పార్టీ నాయకుడిగా కనిపించిన వ్యక్తి, ఈ రోజు మరో పార్టీతో కనిపించడం, రేపు ఇంకో ప్రభుత్వానికి అత్యంత సన్నిహితుడిగా వ్యవహరించడం ప్రజల్లో అనేక సందేహాలకు తావిస్తోంది. ప్రజాసేవే లక్ష్యమా? లేక అధికారానికి దగ్గరగా ఉండటమే లక్ష్యమా? అనే ప్రశ్నలు బలంగా వినిపిస్తున్నాయి.

**మండలంలో అసలు అధికారం ఎవరిది?**
మట్టి అక్రమ రవాణా, ఇసుక దోపిడీ, భూముల వివాదాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, సంక్షేమ పథకాల అమలు వంటి అనేక అంశాల్లో కొందరి మాటే తుది నిర్ణయంగా మారుతోందనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాలకైనా, ప్రజాప్రతినిధులకైనా మించి కొందరి ప్రభావమే ఎక్కువగా కనిపిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు?

ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు. దరఖాస్తులు ఇస్తున్నారు. చరవాణి ద్వారా సమాచారం అందిస్తున్నారు. మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అయినా చర్యలు మాత్రం కనిపించడం లేదనే విమర్శలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ప్రజల సమస్యలపై స్పందించాల్సిన అధికార యంత్రాంగం ఎందుకు మౌనం పాటిస్తోంది? ఈ మౌనానికి కారణం ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానం కోరుతున్నారు.

ఒకప్పుడు వార్త వస్తే.. వ్యవస్థ కదిలేది

గతంలో పత్రికల్లో ఒక వార్త వచ్చినా, టెలివిజన్ ఛానళ్లలో ఒక కథనం ప్రసారమైనా అధికారులు వెంటనే స్పందించి విచారణలు చేపట్టేవారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించి, అక్రమాలకు అడ్డుకట్ట వేసేవారు. కానీ ఇప్పుడు వరుస కథనాలు వెలువడుతున్నా, ప్రజలు ఆధారాలతో ఫిర్యాదులు చేస్తున్నా స్పందన కనిపించడం లేదనే ఆ వేదన వ్యక్తమవుతోంది. మీడియా వెల్లడించిన అంశాలపై కూడా చర్యలు లేకపోతే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి? అనే ప్రశ్న ఎదురవుతోంది.

**ప్రజలే యజమానులు.. అయితే ప్రజాస్వామ్యానికి విలువ ఎక్కడ?**
ప్రజల చేత, ప్రజల కోసం ఏర్పడిన ప్రజాస్వామ్య వ్యవస్థలో పనిచేసే అధికారులు ప్రజల పన్నులతోనే జీతాలు పొందుతున్నారు. అలాంటి అధికారులు ప్రజల సమస్యలను, ఫిర్యాదులను, చట్ట ఉల్లంఘనలపై వచ్చిన సమాచారాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారనే భావన ఏర్పడితే అది ప్రజాస్వామ్యానికి శు భసూచకం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాల్సిన వ్యవస్థ ప్రజల ప్రశ్నలకు దూరంగా ఉండడం సమంజసమేనా? అనే చర్చ జరుగుతోంది.

రాజకీయ ఒత్తిళ్లా... లేక పరిపాలనా వైఫల్యమా?

రాజకీయ ఒత్తిళ్లు, స్థానిక ప్రభావశీలుల జోక్యం, లేదా పరిపాలనా నిర్లక్ష్యం---ఏ కారణమైనా చట్టం అందరికీ సమానంగా అమలవ్వాలన్న సూత్రం దెబ్బతినకూడదు. అధికారులు తమ విధులను చట్టబద్ధంగా, నిష్పాక్షికంగా నిర్వర్తించాలన్న ప్రజల ఆకాంక్ష సహజమే. చట్టం ముందు ఎవరూ అతీతులు కారనే నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపైనే ఉంది.

**ఉన్నతాధికారులు స్పందించాల్సిన సమయం ఇదే**
మండలంలో వినిపిస్తున్న ఈ విమర్శలు, అనుమానాలు, ప్రజల ఆవేదనలపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్వతంత్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజాస్వామ్యంలో అధికారం వ్యక్తులది కాదు, ప్రజలది. చట్టం కంటే ఎవరూ పెద్దవారు కాదనే సందేశాన్ని ఆచరణలో చూపించినప్పుడే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలపడుతుంది.

# శోభన కాలనీలో రోడ్డుపై కూలిన భారీ చెట్టు తొలగింపు

-- మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ చొరవతో వేగంగా స్పందించిన డీఆర్ఎఫ్ బృందం
-- ట్రాఫిక్‌కు వెంటనే మార్గం సుగమం



**బాలానగర్ జులై 10**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీ ఆటో స్టాండ్ వద్ద భారీ చెట్టు ఒక్కసారిగా కూలిపడి రోడ్డుకు అడ్డంగా పడటంతో వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ఆటో డ్రైవర్లు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా, ప్రమాదం జరిగే అవకాశం కూడా నెలకొంది.ఈ పరిస్థితిని గమనించిన స్థానిక ఆటో యూనియన్ నాయకులు వెంటనే ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఆయన ఆలస్యం చేయకుండా విపత్తు స్పందన బృందం అధికారులకు సమాచారం అందించి, తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. మాజీ కార్పొరేటర్ చొరవతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న డీఆర్ఎఫ్ బృందం ప్రమాదకరంగా రోడ్డుపై పడిన చెట్టు, కొమ్మలను యంత్రాల సహా యంతో వేగంగా తొలగించింది. దీంతో కొద్దిసేపటికే ట్రాఫిక్‌ను పూర్తిగా పునరుద్ధరించి, వాహనాల రాకపోకలను యథావిధిగా కొనసాగించేలా చర్యలు చేపట్టారు. సమస్యను వెంటనే పరిష్కరించడంలో చొరవ చూపిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కు స్థానిక ఆటో యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు, కాలనీవాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన ఎప్పటికప్పుడు స్పందిస్తూ ముందుండటం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సలావుద్దీన్, రాజు, నరేష్ పాల్గొన్నారు.

# సర్' పై బూత్ లెవెల్ ఏజెంట్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలి: పులి శివ కుమార్



**బాలానగర్ జులై 10**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియపై ఏజెంట్లకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని బాలానగర్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పులి శివ కుమార్ గౌడ్ అన్నారు. సర్ ఉద్దేశాన్ని, ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, ఈ విధానాలపై ఉన్న అపోహలను తొలగింపజేయలని ఆయన బీఎల్ఏలకు సూచించారు. గురువారం బాలానగర్ లోని రాజు కలని కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన కూకట్పల్లి నియోజకవర్గ బాలానగర్ డివిజన్ బూత్ లెవెల్ ఏజెంట్స్ (బీఎల్ఏ)లతో అవగాహన సమావేశంలో అయన ముఖ్య అధితిగా హాజరై 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)' విధి విధానాలు వివరించారు. ఈ సందర్భంగా పులి శివ కుమార్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్క పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను గుర్తించి సవరణలు చేపట్టేందుకు కృషి చేయాలని, అర్హులైన ఓటరు ఓటర్లజాబితా నుండి తొలగింపు లేకుండా చూడాలన్నారు.ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు మూలస్తంభమన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కుపై అవగాహన
పెంపొందించే దిశగా బూత్ లెవెల్ ఏజెంట్లు కృషి చేయాలన్నారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్‌లెవెల్ ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రేణుక, మేడ్చల్–మల్కాజ్గిరి అధికార ప్రతినిధి మధుమోహన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యాదగిరి గౌడ్, సదానందం గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రవి గౌడ్, కరోర్డినేటర్ గజానంద్ శేఖర్, మహేందర్, హాజి, బీఎల్ఏలు పాల్గొన్నారు.

# బిఆర్ యస్ నాయకులు, రియల్ ఎస్టేట్ మండల అధ్యక్షులు, తెల్లగొర్ల లింగస్వామి నేతృత్వంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు కు ఘన సన్మానం.

**ఖమ్మం /నేలకొండపల్లి /జులై 09/)**
నేలకొండపల్లి మండల కేంద్రంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు నేలకొండపల్లి మండలానికి విచ్చేసిన సందర్భంగా, రియల్ ఎస్టేట్ మండల అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు తెల్లగొర్ల లింగస్వామి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బి ఆర్ఎస్ నాయకులు లింగస్వామి మాట్లాడుతూ. కరోనా టైంలో చనిపోయిన వ్యక్తులను దగ్గర ఉండి దాన సంస్కారాలు చేసిన మీ యొక్క ధైర్యం అందరికీ స్ఫూర్తిదాయకమైనది అని, మీసేవ అజరామరమైనది అని, నిరాశ్రయులను



దిక్కులేని వారిని, మతిస్థిమితం లేని వారిని, చేరదీసి, హక్కున చేర్చుకుని, వారిని పోషించి, మరల మంచి మనుషులుగా మార్చి నూతన జీవితాన్ని ఇస్తున్నారని, మానవసేవే మాధవసేవ అనే సూక్తిని మీ సేవ ద్వారా చరితార్థం చేసుకున్నారని కొనియాడారు. మీలాంటి వ్యక్తి జిల్లాలో ఉండి సేవలు అందిస్తూ మీరు చేసినటువంటి సేవలు తెలంగాణ రాష్ట్రానికి దిక్సూచిగా ఉందన్నారు. మీ సేవలు మరి ఎక్కువగా ప్రభుత్వం గుర్తించి చేయూతనివ్వాలని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల సత్యనారాయణ, కట్టేకోల చిన్నకృష్ణ, ఉపాధ్యాయులు ఉసిరికాయల శ్రీనివాసరావు, దండ శ్రీనివాసరావు, మాగి చక్రపాణి, పొనగాని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు



**పెద్దపల్లి,జూలై 9 :-**
పెద్దపల్లి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో నిర్వహించిన అండర్-17 బాల బాలికల షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్), సుల్తానాబాద్ విద్యార్థులు డి. ప్రియదర్శిని,వై.సమన్విత,బి. మణికంఠ మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు వికారాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లా తరఫున పాల్గొననున్నట్లు కోచ్ బొల్లి సత్యనారాయణ తెలిపారు.
ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదుగుతారని,రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,సతీష్,జ్యోతి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# 16వ వార్డు లో హెల్ప్ డెస్క్ పరిశీలించిన తహసిల్దార్



**నారాయణపేట, జూలై 9 )** మక్తల్ మున్సిపాలిటీ 16 వ వార్డులో సర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంలో భాగంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను గురువారంతహసిల్దార్ సతీశ్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్ ఆల్కూరి పావని సైతం పాల్గొని, హెల్ప్ డెస్క్ తీరు తెన్నుల గురించి వివరించారు. సర్ ప్రక్రియ లో భాగంగా ఒక్క ఓటు కూడా కోల్పోకుండా... ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి, అవసరమైన అన్ని పత్రాలను సిద్ధంగా ఉంచుకొని, పూర్తి సమాచారం బీఎల్వోలకు అందించి, ఫారాలను నింపి, ఓటు హక్కు కోల్పోకుండా చూసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ఫారాలను అందజేయాలని కోరారు. కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్కూరి రవికుమార్, స్థానిక నాయకులు రాజశేఖర్ , తౌఫిక్ అహ్మద్ , మహమ్మద్ యూసుఫ్ , నాదర్ , జావిద్ తదితరులు ఉన్నారు.

# కిష్టాపూర్ డివిజన్‌లో గృహప్రవేశ వేడుకలు

**- పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్**



**మేడ్చల్, జూలై 9 :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిష్టాపూర్ డివిజన్ బ్రాడ్‌వేలో కౌన్సిలర్ ముత్యాలు గౌడ్ నూతన గృహప్రవేశ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ నూతన గృహాన్ని సందర్శించి, వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అనిల్ గౌడ్ , వారి కుటుంబ సభ్యులను అభినందిస్తూ నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ తన శుభాభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కౌన్సి లర్ ముత్యాలు గౌడ్ కుటుంబ సభ్యులు అతిథులను ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు, కాలనీ , కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన గృహప్రవేశ వేడుకను విజయవంతం చేశారు.

# చైర్మన్ గా నమిల మహేందర్ గౌడ్.



**రాజాపేట జూలై 9**
రాజాపేట మండలం రేణికుంట పిఎసిఎస్ చైర్మన్ కార్యవర్గ సభ్యులను ప్రభుత్వ ఏపీసి సెక్రటరీ చైర్మన్ సురేందర్ మోహన్ 13 సభ్యులతో కూడిన నామినేటెడ్ సభ్యులను గురువారం ప్రకటించారు. చైర్మన్ గా రాజాపేట కు చెందిన నమిల మహేందర్ గౌడ్, గుజ్జల బాలరాజు, జంగా లక్ష్మి, భూక్యమన్య, కోరే మల్లయ్య, రాపోలు నారాయణరెడ్డి, మసిరెడ్డి సురేందర్ రెడ్డి, కోటగిరి సంతోష, జూకంటి వీరయ్య, గుడిసెల నరసింహులు, చెట్కూరి గౌరయ్య, చెక్కల బాలయ్య చిగుళ్ల చంద్రపాల్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 13 మందిలో 12 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కాగా ఒకరు సిపిఐ పార్టీకి చెందినవారు.

# మద్యం విక్రయాల్లో నిబంధనలు అమలవుతున్నాయా..?

◆నియోజకవర్గంలో పెరుగుతున్న ప్రశ్నలు..
◆చంద్రుగొండ--ములకలపల్లి--అన్నపురెడ్డిపల్లి మండలాల్లో బెల్ట్ షాపుల జోరు.. తనిఖీలు ఎక్కడ?
◆ ఎంఆర్పీ కంటే అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు
◆ ప్రతి విక్రయానికి బిల్లు తప్పనిసరి.. అమలు అవుతోందా?
◆కల్తీ మద్యంపై ప్రజల్లో అనుమానాలు.. నమూనాల పరీక్షలకు డిమాండ్
◆ బెల్ట్ షాపులపై చర్యల్లో జాప్యమా..?
◆ఎక్సైజ్ శాఖ లక్ష్యాల పేరుతో తనిఖీలు మందగిస్తున్నాయా..? అనే చర్చ






**అశ్వారావుపేట, నేడు న్యూస్:**
ప్రభుత్వ నిబంధనల ప్రకారం లైసెన్స్ పొందిన మద్యం దుకాణాల్లో విక్రయించే ప్రతి మద్యం సీసాకు వినియోగదారుడికి తప్పనిసరిగా బిల్లు లేదా నగదు రసీదు ఇవ్వాలి. ముద్రించిన గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్పీ) కంటే ఒక్క రూపాయి కూడా అధికంగా వసూలు చేయకూడదు. లైసెన్స్ పొందిన దుకాణాల పరిధి దాటి గ్రామాల్లో అనధికారికంగా బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయించడం చట్టవిరుద్ధం. అయినప్పటికీ ఈ నిబంధనలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమలవుతున్నాయనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.ఈ చర్చకు కారణం అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని చంద్రుగొండ, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలాలు. ఈ ప్రాంతాల్లో గ్రామాల వరకు బెల్ట్ షాపులు విస్తరించాయని, కొన్ని చోట్ల బిల్లులు ఇవ్వకుండా విక్రయాలు జరుగుతున్నాయని, ఎంఆర్పీ కంటే అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు ఇప్పటివరకు సమగ్ర తనిఖీలు చేపట్టారా లేదా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.మరోవైపు, మద్యం విక్రయాల విషయంలో ప్రభుత్వం ఎక్సైజ్ శాఖకు కొన్ని ఆదాయ లక్ష్యాలు నిర్దేశించిందని కొందరు అధికారులు అనధికారికంగా వ్యాఖ్యానిస్తున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. అయితే దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేకపోవడం గమనార్హం. అలాంటి పరిస్థితుల్లో అక్రమ మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నారా? అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. ఈ అంశంపై ప్రభుత్వం లేదా ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు.గ్రామాల్లో బెల్ట్ షాపులు పెరుగుతుండటంతో యువత సులభంగా మద్యానికి బానిసయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చట్టబద్ధంగా నడిచే దుకాణాలకు బదులుగా గ్రామాల్లోనే మద్యం అందుబాటులో ఉండడం సామాజికంగా ఆందోళన కలిగించే అంశమని వారు పేర్కొంటున్నారు.అదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో నాణ్యతలేని లేదా కల్తీ మద్యం విక్రయిస్తున్నారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో లైసెన్స్ పొందిన దుకాణాల్లో విక్రయిస్తున్న మద్యం నమూనాలను సేకరించి ప్రయోగశాలల్లో పరీక్షించాలని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యతపై స్పష్టమైన నివేదిక విడుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు.ప్రజల ఆరోగ్యం, ప్రభుత్వ ఆదాయం, చట్టబద్ధమైన వ్యాపార విధానం పరిరక్షణ దృష్ట్యా చంద్రుగొండ, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో ఎక్సైజ్, పోలీసు, విజిలెన్స్ శాఖలు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ వ్యక్తమవుతోంది. లైసెన్స్ దుకాణాల స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల రికార్డులు, బిల్లు జారీ విధానం, ఎంఆర్పీ అమలు, బెల్ట్ షాపులకు సరఫరా జరుగుతోందా అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలు ప్రశ్నిస్తున్నది ఏమిటంటే.. “చంద్రుగొండ, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో బెల్ట్ షాపులు ఎలా నడుస్తున్నాయి? ప్రతి విక్రయానికి బిల్లు ఇస్తున్నారా? ఎంఆర్పీ ఎందుకు అమలు కావడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయి? అక్రమాలపై అధికారులు ఎప్పుడు సమగ్ర దాడులు నిర్వహిస్తారు? ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తు కంటే అక్రమ మద్యం వ్యాపారమే ముఖ్యమా?”

## కూకట్‌పల్లి ‘శ్రీ ద్వారకా గ్రాండ్’ రెస్టారెంట్ సీజ్

**- కిచెన్‌లో పిల్లుల కలకలం, హోటల్ సీజ్!**









**కూకట్‌పల్లి, నవతరం:**
భోజన ప్రియుల నమ్మకాన్ని నట్టేట ముంచుతూ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కూకట్‌పల్లిలోని ‘శ్రీ ద్వారకా గ్రాండ్’ రెస్టారెంట్‌పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సదరు రెస్టారెంట్ కిచెన్‌లో షాకింగ్ దృశ్యాలు వెలుగుచూశాయి. కిచెన్‌లో పిల్లుల గుంపు, ఈగల మయం సాధారణంగా అత్యంత పరిశుభ్రంగా ఉండాల్సిన రెస్టారెంట్ వంటగది (కిచెన్) లో ఏకంగా పిల్లులను పెంచుతుండటం అధికారులను విస్మయానికి గురిచేసింది. కిచెన్ పరిసర ప్రాంతాలన్నీ పిల్లుల గుంపులతో దర్శనమిచ్చాయి. అంతేకాకుండా, వంటగది అంతా ఈగలు ముసురుతూ తీవ్ర అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ఇలాంటి అత్యంత ప్రమాదకరమైన, అపారిశుధ్య పరిస్థితుల్లో ఆహార పదార్థాలను తయారు చేసి కస్టమర్లకు వడ్డిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ?ముగిసిన ఖీూూూ× లైసెన్స్ గడువు మరోవైపు, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఈ రెస్టారెంట్‌కు సంబంధించిన ఫుడ్ సేఫ్టీ (FSSAI) లైసెన్స్ గడువు కూడా ఎప్పుడో ముగిసిపోయినట్లు తనిఖీల్లో తేలింది. ఎలాంటి అనుమతులు, కనీస ప్రమాణాలు లేకుండానే ఈ హోటల్‌ను నిర్వహిస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. ?రెస్టారెంట్ మూసివేతకు నోటీసులుఈ దారుణ పరిస్థితులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫుడ్ సేఫ్టీ అధికారులు సదరు రెస్టారెంట్ యాజమాన్యానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. కిచెన్, హోటల్ పరిసరాలన్నింటినీ పూర్తిగా శుభ్రం చేసి, నిబంధనల ప్రకారం మార్పులు చేసుకునే వరకు రెస్టారెంట్‌ను తక్షణమే మూసివేయాలని (సీజ్ చేయాలని) ఆదేశిస్తూ నోటీసులు జారీ చేశారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఇలాంటి రెస్టారెంట్లపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

# చెక్ డ్యామ్ నిర్మాణంలో నాణ్యత డొల్ల ?

- నాణ్యతలేని నాసిరకం ఇసుకతో కాంట్రాక్టర్ మాయాజాలం?
- రూ.2.15 కోట్ల ఖమ్మంపాడు చెక్‌డ్యామ్ నిర్మాణంపై అనుమానాలు
- ఆసుపాక రెవెన్యూ పరిధిలో కాలువపై నిర్మాణం
- నేడు న్యూస్ కెమెరాకు చిక్కిన దృశ్యాలు.. "పరిశీలిస్తాం" అంటున్న అధికారులు
- ట్రాన్సిట్ పాస్‌లు, నాణ్యత పరీక్షలు, మెటీరియల్ రికార్డులు బహిర్గతం చేయాలని స్థానికుల డిమాండ్







**అశ్వారావుపేట, నేడు న్యూస్:** ఖమ్మంపాడు చెక్ డ్యామ్ నిర్మాణం నాణ్యత ప్రమాదంలో పడింది.. రూ.2.15 కోట్లతో నిర్మిస్తున్న ఖమ్మంపాడు చెక్‌డ్యామ్ సురక్షితమేనా.? చెక్ డ్యామ్ నిర్మాణ సామాగ్రిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిర్మాణంలో వాడాల్సిన నాణ్యత కలిగిన ఇసుక స్థానంలో నాసిరకం ఇసుకను వాడుతున్నట్లుగా బయటపడింది. చెక్ డ్యామ్ నిర్మాణంపై నిఘా పెట్టాల్సిన అధికారులు ఆ దిశగా పట్టించుకున్న దాఖలాలు లేవు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామ రెవెన్యూ పరిధిలోని కాలువపై నిర్మిస్తున్న ఖమ్మంపాడు చెక్‌డ్యామ్ పనుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణ స్థలంలో కనిపిస్తున్న పరిస్థితులు, కాలువ నుంచి ఇసుక తరలింపు, సిమెంట్ వినియోగం, నాణ్యతా ప్రమాణాల అమలుపై స్థానికులు తీవ్ర సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న పనుల్లో నిబంధనలు పూర్తిగా పాటిస్తున్నారా అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. జగన్నాధపురం కాలువ నుంచి భారీ జేసీబీలతో పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుకను తవ్వి ట్రాక్టర్ల ద్వారా నిర్మాణ స్థలానికి తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఇసుక ర్యాంపుగా ఉన్న ప్రాంతమైనప్పటికీ ప్రస్తుతం అక్కడ అధికారిక అనుమతులు లేవని గ్రామస్తులు చెబు తున్నారు. ఇసుక తవ్వకాల వద్ద పనిచేస్తున్న వారిని ప్రశ్నించగా, "మా వెనుక పెద్ద వ్యక్తి ఉన్నాడు.. ఆయన ఆదేశాల మేరకే పని చేస్తున్నాం" అనే నిర్లక్ష్య సమాధానం వినిపిస్తోంది. ఈ వ్యవహారానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు నేడు న్యూస్ వద్ద ఉన్నాయి.

**నిర్మాణ స్థలంలో భారీగా నాసిరకం ఇసుక నిల్వలు**

చెక్ డ్యామ్ నిర్మాణ స్థలంలో భారీగా నాసిరకం ఇసుక నిలువలు




ఉన్నాయి. ఆ ఇసుక ప్రభుత్వ అనుమతి పొందిన మూలం నుంచే సేకరించబడిందా? ప్రతి లోడుకు ట్రాన్సిట్ పాస్ ఉందా? నాణ్యత పరీక్షలు నిర్వహించారా? అనే ప్రశ్నలకు సమాధానాలు మాత్రం లేవు. ఎఫ్.ఎం. 2.8 అంటే ఏమిటి?

ఈ అంశంపై ఇరిగేషన్ డివిజన్ డీఈని సంప్రదించగా.. నిర్మాణంలో ఉపయోగించే ఇసుకకు ఎఫ్.ఎం. (ఫైన్‌నెస్ మాడ్యులస్) 2.8 ఉండాలని తెలిపారు. భద్రాచలం, మణుగూరు ప్రాంతాల నుంచి గోదావరి ఇసుకను తరలించడం కష్టతరమైనందున స్థానిక వాగుల నుంచి లభించే ఇసుకను కూడా సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా ఉపయోగించే అవకాశం ఉంటుందని చెప్పారు. సాంకేతిక అధికారులు సుమారు పది రోజులకు ఒకసారి పనులను తనిఖీ చేస్తారని, ఈ పనుల విలువ సుమారు రూ.2.15 కోట్లు అని వెల్లడించారు. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం ఎఫ్.ఎం. 2.8 ఉండటం మాత్రమే సరిపోదు. సిల్ట్ శాతం, గ్రాడేషన్, స్పెసిఫిక్ గ్రావిటీ, ఆర్గానిక్ ఇంప్యూరిటీ వంటి నాణ్యత పరీక్షలు కూడా తప్పనిసరిగా నిర్వహించాలి. అలాగే కాంక్రీట్‌కు సంబంధించిన స్లంప్ టెస్ట్, క్యూబ్ కాంప్రెషన్ టెస్ట్ వంటి పరీక్షల నివేదికలు కూడా అందుబాటులో ఉండాలి.

**ట్రాన్సిట్ పాస్‌లపై డీఈ వివరణ**

అక్రమ ఇసుక తవ్వకాలు, ట్రాన్సిట్ పాస్‌ల అంశంపై ప్రశ్నించగా, అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకునే అధికారం మైనింగ్, రెవెన్యూ శాఖలదేనని డీఈ తెలిపారు. తమ శాఖకు నేరుగా జరిమానాలు విధించే అధికారం లేదని, ఒకవేళ అలాంటి విషయం తమ దృష్టికి వస్తే సంబంధిత శాఖలకు సమాచారం అందిస్తామని చెప్పారు. తమ శాఖ ప్రధానంగా నిర్మాణానికి వచ్చే ఇసుక సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా ఉందా లేదా అనే అంశాన్ని మాత్రమే పరిశీలిస్తుందని వివరించారు.

అయితే ప్రభుత్వ నిర్మాణ పనుల్లో ఉపయోగించే మెటీరియల్‌కు సంబంధించిన ట్రాన్సిట్ పాస్‌లు, మూలం, నాణ్యత ధృవీకరణ పత్రాలు, పరీక్షల రికార్డులు అందుబాటులో ఉండడం పారదర్శకతకు అత్యంత కీలకమని నిపుణులు సూచిస్తున్నారు.

నిర్మాణంలో వివిధ రకాల సిమెంట్ వాడుతున్న కాంట్రాక్టర్ నిర్మాణ స్థలంలో వివిధ కంపెనీల సిమెంట్ ఖాళీ సంచులు పెద్దఎత్తున కనిపించాయి. దీనిపై డీఈని ప్రశ్నించగా, వేర్వేరు కంపెనీల సిమెంట్ వాడటానికి అభ్యంతరం లేదని, అయితే అవన్నీ పీపీసీ (పోర్ట్‌లాండ్ పోజోలానా సిమెంట్) అయి ఉండాలని తెలిపారు. ఒకవేళ ఓపీసీ (ఆర్డినరీ పోర్ట్‌లాండ్ సిమెంట్) ఉపయోగించినట్లు గుర్తిస్తే పనులను నిలిపివేసే అవకాశం కూడా ఉంటుందని స్పష్టం చేశారు.దీంతో నిర్మాణంలో వాడిన సిమెంట్ మొత్తం పీపీసీదేనా? ఏ గ్రేడ్ సిమెంట్ వినియోగించారు? స్టాక్ రిజిస్టర్లు, మెటీరియల్ రికార్డులు, నాణ్యత పరీక్షల నివేదికలు అందుబాటులో ఉన్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**విచారణ జరిపి వాస్తవాలు బయటపెట్టాలి.**

ఖమ్మంపాడు చెక్‌డ్యామ్ నిర్మాణంలో ఉపయోగించిన ఇసుక, సిమెంట్, కాంక్రీట్ నాణ్యతపై పూర్తి స్థాయి సాంకేతిక పరిశీలన నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. ఇసుక మూలం, ట్రాన్సిట్ పాస్‌లు, మెటీరియల్ రిజిస్టర్లు, క్యూబ్ టెస్ట్, స్లంప్ టెస్ట్, క్వాలిటీ కంట్రోల్ రికార్డులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే మైనింగ్, ఇరిగేషన్, విజిలెన్స్ శాఖలతో కూడిన సంయుక్త విచారణ నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరుతున్నారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుపై ఉన్న సందేహాలను అధికారులు వెంటనే నివృత్తి చేయకపోతే మరిన్ని వివాదాలకు తావిచ్చే అవకాశం ఉందని

# మీడియా మిత్రుడు రవీందర్‌ను పరామర్శించిన చేగుంట జర్నలిస్టులు



**చేగుంట, జూలై 09**

చేగుంట మండలం, ఇటీవల కాలుకు శస్త్రచికిత్స (సర్జరీ) చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న తోటి జర్నలిస్ట్, మీడియా మిత్రుడు రవీందర్‌ను చేగుంట మండల కేంద్రానికి చెందిన వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. రవీందర్ త్వరగా కోలుకుని మళ్లీ ఎప్పటిలాగే విధి నిర్వహణలోకి రావాలని తోటి విలేకరులు ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో చేగుంట మండల పత్రికా, సోషల్ మీడియా మిత్రులు అన్నం మహేష్, మొజమిల్, శ్రవణ్,కొండి శ్రీనివాస్ స్టాలిన్ నర్సింలు , దేవేందర్, ప్రవీణ్, నాగార్జున, సతీష్, చిక్కుడు మహేష్, ప్రకాష్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుపై ప్రజల్లో అవగాహన కల్పించిన తెల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి



**రామచంద్రపురం, జూలై 09:**

సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు నియోజకవర్గం, తెల్లాపూర్ డివిజన్ పరిధిలో ఓటరు జాబితా సవరణ మరియు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు తెల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందేలా చూడటమే తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, చిరునామా మార్పులు, మరియు సవరణల కోసం ఉపయోగించాల్సిన దరఖాస్తు ఫారమ్ ను ఏ విధంగా నింపాలో ఆయన స్థానికులకు వివరించారు. దరఖాస్తులో అవసరమైన వివరాలను ఎలా పొందుపరచాలి, ఏయే ధ్రువపత్రాలను జత చేయాలి అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.సాధారణ ప్రజలకు ఫారమ్‌లు నింపడంలో తలెత్తుతున్న సందేహాలను నివృత్తి చేస్తూ, స్వయంగా దరఖాస్తులను నింపి వారికి అందజేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి ఓటు కీలకమని, అర్హులైన వారంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి జేఎన్టీయూహెచ్ R22 విద్యార్థులకు 0.50% గ్రేస్ మార్కులను మంజూరు చేయాలని విశ్వ విద్యాలయ ప్రధాన ద్వారం ముందు మహా ధర్నా

- 0.50% మార్కులను మంజూరు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం- రాహుల్ నాయక్,స్టూడెంట్స్ ం ప్రొటెక్షన్ ఫోరం.
- జేఎన్టీయూ కూకట్ పల్లి విశ్వ విద్యాలయ ప్రధాన ద్వారం వద్ద R22 రెగ్యులేషన్ విద్యార్థులకు 0.50% అంటే 30 గ్రేస్ మార్కులను మంజూరు చేయాలని ధర్నా నిర్వహించటం జరిగింది.
- ఈ ధర్నా కార్యక్రమానికి ఇంజనీరింగ్ విద్యార్థులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ ధర్నా పోలీస్లు, విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు.

**హైదరాబాద్ కూకట్ పల్లినవతరం డైలీ పేపర్**

ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షులు రాహుల్ నాయక్, జె.న్.టి.యు.ఎస్ హైదరాబాద్ నగర కార్యదర్శి రోషన్,బీ ఆర్ ఎస్ వీ కూకట్పల్లి డివిజన్ నాయకులు గిరీష్, ఈ అరెస్ట్ లును పోలీస్ కేసులు ఈ ఉద్యమాన్ని ఆపలేవని , =22 విద్యార్థులు న్యాయంగా డిమాండ్ చేస్తున్న విధంగా 0.50% వరకు 30 గ్రేస్ మార్కులను కలుపుకునే అవకాశాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.గా 30 మార్కులను సైతం 6 సబ్జెక్టు ల వరకు కలుపుకునే వెసులుబాటు ను విశ్వవిద్యాలయం కల్పించే విధంగా ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గతం లో =18 రెగ్యులేషన్ విద్యార్థులకు,జేఎన్టీయూ లాంటి ప్రతిష్టాత్మకమైన కళాశాలలో సైతం =21 విద్యార్థులకు 30 గ్రేస్ మార్కులను ఇచ్చినప్పుడు అదే పాలసీ ప్రకారం =22 విద్యార్థులకు సైతం 30 గ్రేస్ మార్కులను మంజూరు చేయడం లో ఉన్న ఇబ్బందులు ఏమిటని ప్రశ్నించారు. కావున వెంటనే వందలాది మంది విద్యార్థులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నటువంటి 30 గ్రేస్ మార్కుల ఉత్తర్వులను విశ్వ విద్యాలయం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఈ విషయాన్ని ఉన్నత విద్యా శాఖ అధికారులకు, గౌరవ ముఖ్య మంత్రి వర్యులు,విద్యా శాఖ మంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి వరకు ఈ విషయం చేరే వరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్తాం అని హెచ్చరించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ =22 విద్యార్థులకు 30 గ్రేస్ మార్కులను మంజూరు చేసే వరకు ఈ ఉద్యమాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శ్రీనికేతన్, నితిన్ రెడ్డి, సిద్దార్థ పటేల్, ఋత్విక్, శ్రీహాస్,సాయి కుమార్, శ్రీ వర్ధన్,



ప్రణీత్, రాజ్ కుమార్, చక్రవర్తి, తను కుమార్, ఆనంద్, గౌతం, రాహుల్ సామల, అక్షిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# చేగుంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డిని పరామర్శించిన కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి.




**చేగుంట జూలై 9**

చేగుంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి సతీమణి మంజుల ఇటీవల మృతి చెందగా, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి గురువారం ఇబ్రహీంపూర్‌లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంజుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నారాయణరెడ్డిని కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ మనోధైర్యాన్ని అందించారు. మంజుల మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.వీరి వెంట కల్వకుంట సర్పంచ్ అందె. కొండల్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

Printed **SIRIGIRI VARADARAJU,** and published by **SIRIGIRI VARADARAJU,** On behalf of **SIRIGIRI VARADARAJU**,and printed at Kranthi publications, D.NO.2-504/1 **Aditya Nagar** colony Arasavilli Srikakulam dist, **ANDHRA PRADESH STATE** 532 401 **Published at** Kranthi publications D.NO.2-504/1 Srikakulam dist, ANDHRAPRADESH STATE 532 401. Editer : **SIRIGIRI VARADARAJU** Email: navatharamraju @gmail.com **CELL : 9959007255, 8340844777**